## 13. మస్జిద్ లోనికి ప్రవేశించునపుడు పఠించు దుఆ

٢٠- «أَعُوذُ بِاللهِ الْعَظِيمِ، وَبِوَجْهِهِ الْكَرِيمِ، وَسُلْطَانِهِ الْقَدِيمِ، مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ». [بِسْمِ اللهِ، وَالصَّلاَةُ] [وَالسَّلاَمُ عَلى رَسُولِ اللهِ] «اللَّهُمَّ افْتَحْ لِي أَبْوابَ رَحْمَتِكَ».

**20. అఊదు బిల్లాహిల్ అదీమ్ వ బివజ్హి హిల్ కరీమ్. వ సుల్తానిహిల్ ఖదీమ్, మినష్ షైతా నిర్రజీమ్.[1] 'బిస్మిల్లాహి వస్సలాతు[2] వస్సలాము అలా రసూలిల్లాహి,[3] అల్లాహుమ్మఫ్ తహ్లీ అబ్వాబ రహ్మతిక్.[4]**

---

1. అబుదావూద్ మరియు చూడుము సహీహ్ అల్ జామిఅ్ సంఖ్య 4591.
2. ఇబ్ను సిన్ని సంఖ్య 88లో ఉల్లేఖించారు మరియు అల్బానీ హసన్ అని ఋజువు చేశారు.
3. అబుదావూద్ 1/126 మరియు చూడుము సహీహ్ అల్ జామిఅ 1/528.

శపించబడిన షైతాన్ బారి నుండి సర్వోత్తముడైన, కారుణ్యంతో నిండిన ముఖము గల, సర్వశక్తిశాలి అయిన అల్లాహ్ శరణు వేడుచున్నాను. అల్లాహ్ పేరుతో ప్రవేశిస్తున్నాను. అల్లాహ్ సందేశహరునిపై శాంతి మరియు శుభాలు కురియుగాక, ఓ అల్లాహ్ నా కొరకు నీ కరుణా కటాక్షాల ద్వారములు తెరియుము. (అబూ దావూద్, సహీహ్ కలిముత్ తయ్యిబ్ – అల్‌బానీ).

హజ్రత్ ఫాతిమా ఉల్లేఖన ప్రకారం: **"అల్లాహుమ్మగ్ ఫిర్లీ జునూబీ వఫ్తహ్లీ అబ్‌వాబ రహ్మతిక్"** లాంటి పదాలు కూడా చదివేవారు (ముస్లిం, ఇబ్నుమాజ 1-128-129).

---

4. ముస్లిం 1/494. మరియు సునన్ ఇబ్ను మాజాహ్‌లో ఫాతిమా రదియల్లాహు అన్హా హదీథ్ నుండి అల్లాహుమ్మగ్ఫిర్ లీ జునూబీ వఫ్తహ్ లీ అబ్వాబ రహ్మాతిక అల్బానీ సహీహ్ అని ఋజువు పరిచారు, సాక్ష్యం కొరకు సహీహ్ ఇబ్నుమాజాహ్ 1/128-129ని చూడండి.